విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 6 ఆగస్టు 2024 పేజీలు : 4 వేల : 2.00

## యాదగిరి కొండపై భక్తులకు
# పుణ్యస్నాన సంకల్పం




**మన వార్త** యాదగిరి కొండపై భక్తులకు పుణ్యస్నానాలు చేసే అవకాశాన్ని దేవస్థానం కల్పించనుంది.ఇందుకోసం కొండపై ఉన్న విష్ణు పుష్కరిణిని ఈనెల 11 నుంచి అందుబాటులోకి తెస్తున్నారు. ఇందులో భాగంగా విష్ణు పుష్కరిణిని ఆలయ ఈవో ఏ భాస్కర్?రావు ఆదివారం పరిశీలించారు. కొండపై గతంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేవారు. పునర్నిర్మాణంతో భక్తులకు ఆ అవకాశం లేకుండా చేశారు.కొండ కిందే ఏర్పాటు చేసిన లక్ష్మీ పుష్కరిణిలో ఇప్పుడు భక్తులు స్నానాలు చేస్తున్నారు. కొండపై కూడా పుణ్యస్నానాలు చేయాలని భక్తులకు ఉన్నప్పటికీ అది నెరవేరడం లేదు. అయితే, భక్తుల కోరిక మేరకు కొండపై పుణ్యస్నానాలకు అవకాశమివ్వాలని ఇటీవల ఆలయ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కొండపై విష్ణు పుష్కరిణిలో ఈనెల 11 నుంచి 'స్నాన సంకల్పం' పేరుతో అవకాశం 'కల్పించనున్నారు. అయితే దీని కోసం టికెట్? తీసుకోవాలని ఈవో భాస్కర్?రావు తెలిపారు.దంపతులకు రూ .500, ఒక్కరికి అయితే రూ.250 రేటు నిర్ణయించినట్టు చెప్పారు. టికెట్ ?తీసుకున్న వారు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పుణ్యస్నానం చేయొచ్చు. అయితే.. ఈ టికెట్? తీసుకున్న భక్తులకు ఉచితంగా వీఐపీ దర్శనంతోపాటు స్వామివారి ప్రసాదం లడ్డూ కూడా అందిస్తామని ఈవో తెలిపారు.

## షాద్ నగర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్



**మన వార్త** షాద్ నగర్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయం వెళ్లడంతో ఆయన వెంటనే పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఘటనతో సంబంధం ఉందని భావించిన వారిని వెంటనే అక్కడి నుంచి తప్పించి పోలీస్ హెడ్క్వార్టర్కు ఎటాచ్ చేయాలని ఆదేశించారు. ఘటనకు బాధ్యులైన వారు ఎవరూ తప్పించుకోలేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఘటనలో బాధితులకు న్యాయం చేయడంతో పాటు వారికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో బంగారం చోరీ కేసులో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ఉపయోగించక ముందే మహిళా సునీతపై షాద్ నగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారు. గత నెల 24వ తేదీన ఆమెపై షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో 333(3)305 బిఎన్ఎస్ భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు. ఆ తరువాత విచారణ పేరుతో అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేశారనీ, బాధితుల ఆరోగ్య పరిస్థితి బాగాలేక నడవలేని స్థితిలో ఉన్న విషయం వారిని చిత్రహింసలకు గురి చేసిన ఘటన వెలుగులోకి తెచ్చింది. ఇప్పుడు ఈ ఘటన విషయమై వార్తలు అటు ప్రతిపక్ష పార్టీలను ప్రజాసంఘాలను ఇటు సీఎం దృష్టికి తీసుకెళ్లాయి. దీనిపై ఇప్పటికే డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని పోలీసు ఉన్నత స్థాయి అధికారులు సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు. మొత్తం దీంట్లో ఐదుగురు పోలీసు సిబ్బంది టార్చర్ చేసినట్టు చిత్రహింసల గురి చేసినట్టు తెలుస్తుంది. దళిత మహిళపై దాడి చేసి, చిత్రహింసల గురిచేసిన పోలీసు సిబ్బందిలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి తో పాటు క్రైమ్ సిబ్బంది రఫీ ,మోహన్ లాల్ ,కరుణాకర్ , అఖిల, ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. వీరిపై కూడా చర్యలు తీసుకోవాలని అటు ప్రతిపక్ష పార్టీలతో పాటు ఎస్సీ, ఎస్టీ కమిషన్ బృందం ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి.

## హైదరాబాద్ లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్ ఏర్పాటు



– 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్,15 వేల మందికి ఉద్యోగాలు...

– అమెరికాలో సీఎంతో చర్చలు జరిపిన కంపెనీ ప్రతినిధి బృందం...

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 6, (మనవార్త)** ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో దాదాపు 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందం కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్,కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. భేటీలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత,కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్? లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు. హైదరాబాద్ లో నెలకొల్పే కాగ్నిజెంట్ కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్ ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని సీఎం అన్నారు.


## గ్రామాన్ని దత్తత తీసుకోవడం
# అభినందనీయం




**మన వార్త** గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందిస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నందిపహాడ్ గొత్తికోయ గ్రామాన్ని అడమా మద్ధతుతో నిర్మాన్ స్వచ్ఛంద సంస్థ దత్తత తీసుకొని పలు అభివృద్ధి పనులు చేపట్టారు. స్వచ్ఛమైన తాగునీటి కోసం బోర్వెల్, వాటర్ ట్యాంక్, 4 కమ్యూనిటీ టాయిలెట్లు, షెడ్, 10 వీధి లైట్లు, జంతువుల కోసం 2 నీళ్ల ట్యాంకులు, 20 కుటుంబాలకు లైటింగ్ ఏర్పాటు చేయగా, కలెక్టర్ దివాకర, ఓఎస్డీ మహేశ్ బాబా సాహెబ్ గీతేతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడంలో దాతల సహకారం ఎంతో గొప్పదన్నారు. ఇటీవల తాడ్వాయి మండలం తక్కలపాడులో స్కూల్?నిర్మించాలని కోరగా, కలెక్టర్, ఎస్పీ స్పందించి 15 రోజుల్లో పూర్తి చేశారని గుర్తు చేశారు.జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అధికారుల సహకారం మర్చిపోలేనిదన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మరుగుదొడ్ల వాడకం, తాగునీటి వాడకం, తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని, దీనిపై త్వరలోనే అధికారులతో సమీక్ష నిర్వహిస్తానన్నారు. నిర్మన్, ఆడమా స్వచ్ఛంద సంస్థల యజమానులు అనిల్, నిఖిల్ మాట్లాడుతూ నిరుపేదలకు సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ గ్రామాన్ని ఎంచుకున్నామన్నారు. కోయ ప్రజలకు ఏమేమి కావాలో గ్రామసభలో తీర్మానం చేసుకొని నిర్మించామన్నారు. కార్యక్రమంలో నిర్మాన్, అడమా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డీఎస్పీ రవీందర్?, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## వేములవాడ రాజన్న ఆలయంలో
## భక్తుల సౌకర్యార్థం బ్రేక్ దర్శనాలు



**వేములవాడ, ఆగష్టు5( మన వార్త )** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రమైనా వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల సౌకర్యార్థం బ్రేక్ దర్శనాలు ఏర్పా టు చేస్తున్నట్లు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు.ఇక్కడ శివుడు రాజరాజే శ్వరుడిగా భక్తులకు దర్శనం ఇస్తారు. సోమవారంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. శ్రావణ మాసం, కార్తీక మాసం, శివరాత్రి సమయంలో ఇసుకవేస్తే రాలనంత జనం ఉంటారు. ఆ పరమశివుడిని దర్శించుకొని తరిస్తుంటారు. ఏటేటా భక్తుల రద్దీ పెరుగుతూనే ఉంది. తిరుమలలో భక్తుల కోసం స్పెషల్ ఎంట్రీ దర్శన టికెట్ ఉంటుంది. ఒక్కొక్కరికి రూ.300 తీసుకొని, స్పెషల్ దర్శన టికెట్ ఇస్తారు. టీటీడీ యాప్, ఆన్ లైన్‌లో మాత్రమే టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. వేములవాడలో భక్తుల రద్దీ పెరుగుతోంది. ఆ క్రమంలో , వేములవాడ ఎమ్మెల్యే అధికారులతో సమావేశం నిర్వహించారు. బ్రేక్ దర్శన టికెట్ అమలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం ప్రతిపాదనలను దేవదాయశాఖ కమిషనర్‌కు పంపించారు. ఆమోదం తెలుపడంతో ప్రారంభం అయ్యింది. బ్రేక్ దర్శనం కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని బేక్ దర్శనానికి సంబంధించి ఉదయం 10.15 గంటల నుండి 11.15 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బ్రేక్ దర్శనం ఉంటుందని,ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని అన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభం




**గజ్వేల్ ఆగస్టు 5(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమము లో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించారు కార్యక్రమం భాగంగా గజ్వేల్ స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ పాల్గొని పంచాయతి సెక్రటరీ కుమార్ స్వామి ఆధ్వర్యంలో స్థానిక నాయకుల స్వయం సహాయక సంఘాలు యువజన సభ్యులతో సమావేశమై ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ కుమార్ స్వామి, స్పెషల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమాలు ఈరోజు నుంచి 9వ తేదీ వరకు కొనసాగుతుంది దీనిలో భాగంగా ప్రతిరోజు దోమల పైన శానిటైజర్ మురికి కాలువలు శుభ్రపరచడం. దోమలు రాకుండా జాగ్రత్తలు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి తెలియజేస్తూ ముఖ్యంగా వీధి కుక్కల వల్ల ముప్పుపై ఐఇసి ప్రచారం నిర్వహించాలి అలాగే గృహ స్థాయిలో చెత్తను వేరు చేయాలి. పారిశుద్ధం తోటలో పెంపకం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి డెంగ్యూ మరియు మలేరియా లపై ప్రచారం నిర్వహించాలి మనం తాగే నీరు ప్రతిరోజూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో , హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సత్యం, ఎండి హైమద్, మంద నరసింహులు .కోత్త పల్లి ఎల్లగౌడ్, బోయిని రామ్ చంద్రం ,బొర్రన బాల్ రాజు గౌడ్,,అందోల్ నరసింహులు, లచ్చిరేడ్డి ,పాల రాములు గౌడ్,,బోయిని బిక్షపతి , గజ్వేల్ నరేందర్ రెడ్డి ,,అర్మల్ల రాంచందం, శ్రీనువాస్ రేడ్డి , మల్లేశం, మహిళ గ్రూప్ సభ్యులు, సిసి, ఫీల్డ్ అసిస్టెంట్లు, కరబర్ స్వామి,ఆశ వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదిక్ వైద్య అధికారినిగా జొన్నాల శ్రీదేవి



**శంకరపట్నం,ఆగస్ట్05(మన వార్తా ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ ఆయుర్వేదిక్ వైద్యాధికారినిగా జొన్నాల శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన డాక్టర్ సంధ్యారాణి ములుగు జిల్లా అడవి మల్లంపల్లికి బదిలీపై వెళ్లగా హుజురాబాద్ మండలం బోర్నపల్లిలో ఆయుర్వేదిక్ వైద్య అధికారినిగా విధులు నిర్వహిస్తున్న జొన్నాల శ్రీదేవి మొలంగూర్ ఆయుర్వేదిక్ వైద్యాధికారినిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రతిరోజు పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తామని పేర్కొన్నారు. ఆయుష్ వెల్ సెంటర్లో షుగర్ టెస్ట్ లు నిర్వహించబడతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,సెంటర్లో సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సిబ్బంది సాంబయ్య గత సంవత్సరం పదవీ విరమణ పొందిననాటినుండి నేటివరకు సిబ్బందిని నియమించలేదని, ఇప్పటికైనా పై అధికారులు స్పందించి సిబ్బందిని నియమించాలని కోరారు.

# పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలపరాదు ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్



**వేములవాడ ఆగస్టు 05 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో రోడ్డు భద్రత నియమాలపై సోమవారం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ అవగాహన కల్పించారు. శ్రావణమాసం నేపథ్యంలో రాజన్నలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. భక్తులతో పాటు వేముల వాడ ప్రజలు నో పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలు నిలుపురాదని సూచిం చారు. నో పార్కింగ్ ప్రాంతాల్లో ఉన్న వాహనాలకు వీల్ లాక్ చేసి జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.

# వెంకటేశ్వర్లు. మనవార్త న్యూస్: కొత్తగూడెం మున్సిపాలిటీ స్వచ్ఛదనం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 5 (మన వార్త ప్రతినిధి )**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు కునంనేని. సాంబశివరావు భద్రాద్రి జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు 25 వార్డు గాజుల రాజం బస్తి నందు మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా ఈరోజు వార్డులో వార్డు ప్రజలతో శ్రమదానం చేయించి జెండా గ్రౌండ్ ని శుభ్రం చేసి అలాగే తడిచెత్త, పొడిచెత్త గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగ కౌన్సిలర్ సాహెర బేగం మాట్లాడుతూ వార్డులో ప్రతి ఒక్కరు కూడా సాధ్యమైనంత మేర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇంట్లో ఏర్పడే వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషాద్రి స్వామి స్పెషల్ ఆఫీసర్ అర్జున్ వార్డు కౌన్సిలర్ సాహెర బేగం వార్డు స్పెషల్ ఆఫీసర్ శ్రవణ్ మున్సిపల్ సానిటరీ జవాన్ నవీన్ గారు , వార్డు మాజీ కౌన్సిలర్ మొహాద్ . యూసుఫ్ ఆశ వర్కర్ శుశీల అంగన్వాడీ టీచర్లు పద్మ, రాజకుమారి ఆర్ పి కె.రాజకుమారి వార్డు పెద్దలు బండారి.రాములు గారు,అబ్దుల్ రెహ్మాన్, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం




**సైదాపూర్ ఆగస్టు 05 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం సోమవారం వేన్కపల్లిబి సైదాపూర్ మండలంలోని. వెన్నేంపల్లి, సోమరం ,రాయికల్ గ్రామల్లో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో ఘణంగా ఏర్పాటు చేసి, గ్రామంలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తో కలిసి ర్యాలీ నిర్వహించి పరిశుభ్రత పట్ల అవగాహన చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్ మాట్లాడుతూ పరిశుభ్రత పట్ల గ్రామంలో ని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా ప్రజలు ఎటువంటి అనారోగ్యం తో బాదపడ కూడదని ప్రభుత్వం. ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు ,అందు వలన ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీసేల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు , జిల్లా అధికార ప్రతినిధి రాఘవులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లయ్య వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు , కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్కు అనుగుణంగా నిధులు కేటాయించేయాలని



**–అధ్యక్షులు నత్తి శివకుమార్**
**గజ్వేల్ ఆగస్ట్ 05 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్కు అనుగుణంగా నిధులు కేటాయించేయాలని డిమాండ్ చేస్తు బిజెపి ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్ ఆధ్వర్యంలో గజ్వేల్ లో ఎమ్మార్వో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల నిర్వహించిన ఎస్సీ డిక్లరేషన్లో ఇచ్చిన ప్రధాన హామీలైన అంబేద్కర్ అభయహస్తం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి రుణాలు, షెడ్యూల్డ్ కులాల సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునః నిర్మాణం తదితర అంశాలకు రాష్ట్ర బడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించకపోవడాన్ని నిరశిస్తున్నాం. ఈ క్రింది డిమాండ్లను వెంటనే నెరవేర్చి ఎస్సీలను ఆదుకోవాలని బిజెపి ఎస్సీ మోర్చా విన్నపం . అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలి,ఎస్సీ ఉప కులాలు, మాల మరియు మాదిగ కార్పొరేషన్లకు సంవత్సరానికి రూ.750 కోట్లు కేటాయించాలి,ప్రతి ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇళ్లు నిర్మాణానికి రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలి,ఎస్సీ హాస్టల్స్ పునః నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే కేటాయించాలి,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికై సబ్సిడీ రుణాలకు సంవత్సరానికి రూ. 1000 కోట్లు కేటాయించాలి.రాష్ట్ర ప్రభుత్వాన్నికి గుర్తు చేశారు లేనియెడల రాబోవు రోజుల్లో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, పట్టణ సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్ , బిజెపి ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె శేఖర్ ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్,మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి అలేటి సుమతీ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి అయిల మహేందర్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు నాయిని సందీప్, మైస విజయ్, చెప్పియాల వెంకటరెడ్డి, వడ్డేపల్లి ప్రసాద్,బిజెపి పట్టణ కార్యదర్శిలు కొన్నే రాజశేఖర్ రెడ్డి, చెన్నోజీ నీరజ,ఓబిసి పట్టణ అధ్యక్షులు దువ్వల రాజు, బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు సిలివేరు కుంకుమ రాణి, మహిళా మోర్చా పట్టణ ఉపాధ్యక్షురాలు వడ్ల భవానీ,మంతురి మమత ,పట్టణ కార్యదర్శి చింతా సరీత, పాతూరి మమత, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ చింతల రోహిత్.నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# భారీ దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు-మూడు కోట్ల విలువ గల బంగారం స్వాధీనం



**జహీరాబాద్, ఆగష్టు 5 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ఉత్తర్వుల మేరకు, జహీరాబాద్ డిఎస్పీ రామ్ మోహన్ రెడ్డి సూచనలతో పోలీసు అధికారులు మూడు టీం లుగా ఏర్పడి వాహనాలు తనిఖీ చేశారు. అందులో భాగంగా ఆదివారం రాత్రి దొంగల నుండి పది లక్షల విలువ గల, 2 కిలోల 900 గ్రాముల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రూపేష్ జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏఎస్పీ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి 65 బుర్దిపాడ్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక మారుతి బ్రీజా కారు నంబర్ %జ+ా4 ఎణ% 9765, డ్రైవరు పై అనుమానాం రాగా, కారును ఆపి తనిఖీ చేయగా కారులో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని, వారిని విచరిస్తుండగా దొంగలు పారిపోతుంటే, అందులో నుండి ఒక వ్యక్తిని పట్టుకున్నామని అన్నారు. పట్టుబడిన వ్యక్తి పేరు మాసూమ్ అలియాస్ ముస్తాక్ ఖాన్ తండ్రి యూసుఫ్ ఖాన్ వయసు 40 సంవత్సరాలు కీర్వ జాగీర్ దార్వార్ పురా, దార్ జిల్లా మధ్యప్రదేశ్ అని తెలిపాడు. పారిపోయిన వారి వివరాలు తెలుసుకొనగా అష్రాఫ్ ఖాన్, ఫెరోజ్, సాజిద్ అని, వారు దాట హెూటేల్స్ వద్ద ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సులలో దొంగతనాలు చేస్తామని తెలిపి, మొన్న అనగా వారం క్రితం కోహినూర్ ధాబ హెూటల్ వద్ద ఆగి ఉన్న ఆరెంజ్ ట్రావెల్ బస్సు లో బంగారు ఆభరణాలు దొంగతనం చేశామని, బ్యాగులో గల 3 కిలోల బంగారు ఆభరణాలు తీసి చూపించాడన్నారు. ఈ రోజు కూడా జహీరాబాద్ ప్రాంతంలో ఇంకొక పెద్ద దొంగతనం చేసి మొత్తం బంగారం హైదరాబాద్ లో అమ్ముదామని మధ్యప్రదేశ్ నుండి బయలుదేరి జహీరాబాద్ కు వస్తున్నామని తెలిపాడన్నారు. బ్యాగులో దొరికిన బంగారు ఆభరణాలను తూకం వేయించగా మొత్తం బంగారం 2 కిలోల 900 వందల గ్రాములు కలదన్నారు. అట్టి బంగారం విలువ 3 కోట్ల 10 లక్షలు కలదని పేర్కొన్నారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నామన్నారు. తనిఖీలో జహీరాబాద్ సిఐ బి శివలింగం, ఎస్ఐ లు రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్, ప్రసాద్ రావు, రామా నాయుడు, ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారన్నారు.

# రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనం ప్రారంభించిన ప్రభుత్వ విప్



**వేములవాడ ఆగస్టు 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనం ప్రారంభించిన ప్రభుత్వ విప్.దక్షిణ కాశీగా పేరుగాంచిన పేద ప్రజల కోరికలు తీర్చే రాజన్న దేవాలయంలో నేడు బ్రేక్ దర్శనం ప్రారంభించడం శుభపరిణామం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదయ శాఖ వారి ఆధ్వర్యంలో నేడు భక్తులుకు శీఘ్ర దర్శనాన్ని ప్రారంభించుకుంటున్నాం.యాదాద్రి తిరుమల తిరుపతి దేవస్థాన తరహాలో వేములవాడ రాజనాలయంలో కూడా శీఘ్రదర్శనాన్ని లభించేలా బ్రేక్ దర్శనం ఏర్పాటు చేసుకున్నాం.సదూరం నుంచి వచ్చే రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రాజన్న ఆలయంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తాంప్రతిరోజు ఉదయం 10:15 నుంచి 11:15 వరకు సాయంత్రం నాలుగు 4:00 నుంచి 5:00 నిమిషాల వరకు బ్రేక్ దర్శనం ఏర్పాట్లు చేస్తున్నాంప్రతి ఒక్కరికి 300 రూపాయల టికెట్ కేటాయించడం జరిగింది.. కోడే టికెట్తో 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది.దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఆ పరమేశ్వరునికి కోడేని కట్టడం వేములవాడ రాజన్న ఆలయ ప్రసిద్ధిగాంచింది. ఈరోజు ప్రారంభించిన బ్రేక్ దర్శనం పట్ల చతిస్గడ్ మహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తులు చాలా ఆనంద వ్యక్తం చేశారు.ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుధ్య నిర్వహణ మంచినీటి వసతి వంటి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం.శ్రావణమాసం మొదటిరోజు దర్శనం ప్రారంభించుకోవడం చాలా శుభ పరిణామం రాజన్న ఆలయానికి గత పాలకులు 100 కోట్లు ఇస్తాం అని మోసం చేసారు.వాళ్లు రంగురంగుల బ్రోచర్లలో అభివృద్ధి చేశారని తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేరుప్రభుత్వ ఏర్పడిన మొదటి మూడు నెలల్లోనే విటీడీఏ సమావేశం ఏర్పాటు చేసి మళ్లీ పోయిన 20 కోట్ల నిధులను వెనక్కి తీసుకొచ్చాం.బడ్జెట్లో ఎవరు ఊహించని విధంగా రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులు కేటాయించడం జరిగింది.

# రేవంత్ సర్కార్ బడ్జట్ లో కార్మికులకు మొండి చెయ్యి చూపింది




**–నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక లోకం గళంఎత్తాలి...**
**–ప్రభుత్వరంగ సంస్థలను బిజెపి కుట్రల నుండి కాపాడుకుందాం...**
**–ఏ టి సి జిల్లా ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 5( మన వార్త ప్రతినిధి ):** కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత అసంఘటిత కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి న రాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన ఏఐటీయూసీ 2వ మహాసభ నిర్వహించారు. మహాసభ లో నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పెట్టిన బడ్జట్ లో దేశం లో మోడీ – రాష్టం లో రేవంత్ ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఎలాంటి ప్రయోజనకరం గా ఒక్కరూపాయి కూడా నిధులు ఇవ్వలేదు అని మనిషి జీవిచాలి అంటే కనీస వేతనం 26 వేలు ప్రతి నెల ఇవ్వాలి అన్న సుప్రీ కోర్టు ఆదేశం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అనే చట్టం అమలు ఎందుకు పాలకులు చేయరు అని ప్రశ్నించారు ,కొట్లాడి సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చాలని కుట్రను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుంది అని, ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి ఆదా నీ అంబానీలకు అప్పజెప్పేందుకు తీవ్ర కృషి చేస్తుందని విమర్శించారు. కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వం లు ప్రవేశ పెట్టిన బడ్జట్ లో కార్మికులు కు నిదులు కేటాంపులు జరుపలేదు అని, సంఘటిత,రంగం లో రాష్టం లో 2 కోట్ల మంది కార్మికులు కు ఎలాంటి ప్రయోజనము లేకుండా చేసారు అని కనీస వేతనం అందటం లేదు అని ఆవేదన ఎక్తం చేశారు.అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్చూచి వంటిదని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘం ఏఐటీయూసీ అని, కార్మికులు, ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలకు స్వాతంత్రానికి పూర్వం నుంచే పోరాడుతోందని, 8 గంటల పనివిధానం, సంక్షేమ చట్టాలను సాధించి పెటింది ఏఐటీయూసీనేనని అన్నారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న చట్టాలని ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుంట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో ఏఐటీయూసీ నాయకత్వంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

## స్వచ్ఛందనం-పచ్చదనం తో కూతవేటు దూరం ర్యాలీ




**జహీరాబాద్, ఆగష్టు 5 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పురపాలక సంఘం అధికారులు కూతవేటు దూరంలో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛదనం పచ్చదనం అనే బ్యానర్ తో పురపాలక సంఘం కార్యాలయం నుండి జాతీయ రహదారి పై ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు గల సుమారు 400 ల మీటర్లు ర్యాలీగా వెళ్లి తిరిగి కార్యాలయానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిఎమ్మెస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్ జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో పురపాలక సంఘం కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ఖాజా మియా, అజ్మత్, మాజీ కౌన్సిలర్ తంజిమ్, ఎంఐఎం అత్తర్, మహిళా సంఘాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 మన వార్తా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెస్ట్ వెంకటాపురం లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీ వాసులకు మొక్కలు అందజేశారు. మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి చెత్తను ఎప్పటికప్పుడు సేకరించాలని స్వేచ్ఛ ఆటో డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం హెచ్ ఓ. మంజుల. సర్కిల్ మేనేజర్ ప్రవీణ. భాస్కర్. జిహెచ్ఎంసి స్టాఫ్ నాయకులు. జనార్దన్. దేవయ్య గౌడ్. మురళి గౌడ్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం ప్రారంభం



**శంకరపట్నం,ఆగస్టు 05 (మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలంలోని పలు గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం పై అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని మొలంగూర్ లో ప్రత్యేక అధికారి ఎమ్మార్వో బత్తుల భాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. ఈనెల 5 నుండి 9వ తేది వరకు ప్రతిరోజు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు మహిళా సంఘాల అనుబంధంతో ప్రతి ఇంటికి వెళ్లి మొక్కలు నాటించి స్వచ్ఛదనం పచ్చదనంగా గ్రామాన్ని తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు నీరజ, జైఈ అంజయ్య, టెక్నికల్ అసిస్టెంట్ మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్ కుమార్, కరోబార్ దాసరి మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని కొత్తచెరువు కట్టపైన స్థానిక కార్పొరేటర్ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. ఏ ఎం హెచ్ ఓ. మంజుల. వార్డ్ అధికారి స్వామి. ఎస్ ఎఫ్ ఏ లు. కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో నాటు బాంబు కలకలం



**-నాటుబాంబు పేలి యువకుడికి గాయాలు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలింపు.**
**-ఘటనా స్థలాన్ని పరిశీలించిన హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్.**

**హుస్నాబాద్ ఆగస్టు 05(మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో నాటు బాంబు పేలి ఎండి ఖలీల్ అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి దీంతో హుస్నాబాద్ లో నాటుబాంబు పెలుడు కలకలం రేపింది. సోమవారం ఉదయం ఖలీల్ అనే వ్యక్తి తన పశువులను మేపేందుకు పోలం వద్దకు తీసుకెళ్లాడు తాళ్లతో వాటిని కట్టేసి ఉంచేందుకు భూమిలోకి మేకును కొడుతుండగా నాటుబాంబు పేలినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనలో ఖలీల్ చెయి తోపాటు కాలుకు తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన యువకున్ని 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అనంతరం సంఘటన స్థలాన్ని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ సందర్శించారు అయితే ఈ నాటు బాంబులు అడవి పందులకు వేటాడేందుకు వేటగాళ్లు పడేసినట్లు అనుమానిస్తున్నారు. నాటుబాంబులు గతంలో వేసినావా..? లేదా ఇటీవల వేసినావా? అనేది తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వాయనాడ్ బాధితుల కు విరాళం సేకరించిన సిపిఎం



**జహీరాబాద్, ఆగష్టు 5 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్)**: వాయనాడ్ వరద బాధితుల సహాయార్థం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటి సభ్యులు ఎస్ మహిపాల్ మాట్లాడుతూ వాయనాడ్ వరద బీభత్సవాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజలు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ లో వర్షాల కారణంగా కొండ చర్యలు విరిగిపడి వందలాది మంది మరణించి, వేలాది మంది నిరాశ్రయులు అయినందున కేంద్రం వెంటనే జాతీయ విపత్తుగా ప్రకటించి, వాయనాడ్ ప్రజలను ఆదుకోవాలని మహిపాల్ డిమాండ్ చేశారు. వరద బీభత్సంతో వాయనాడ్ అతలాకుతలం అయ్యిందని, పర్యాటక కేంద్రంగా ప్రఖ్యాతి గాంచిన వాయనాడ్ ఇలాంటి స్థితిలో ఉండటం బాధాకరం అన్నారు. ఈ సమయంలో కేరళకు అండగా నిలబడాల్సిన కేంద్ర ప్రభుత్వం బాధ్యతారాహితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితులకు ప్రజల నుండి విరాళాలు సేకరించడం జరుగుతుందని, పార్టీ రాష్ట్ర కమిటీ ద్వారా వరద బాధితులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీమొద్దిన్, బక్కన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ బాక్సులు దొంగలించిన నిందితులను అరెస్టు చేసిన ములుగు పోలీసులు



**-గజ్వేల్ రూరల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి**

**ములుగు ఆగస్టు 05 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గత రెండు నెలల క్రితం ములుగు మండలం అచ్చాయి పల్లి గ్రామ శివారులోని కొత్తగా నిర్మిస్తున్న ఒక ఇంటి వద్ద సెంట్రింగ్ బాక్సులు దొంగలించిన నిందితులను అరెస్ట్ చేసిన ములుగు పోలీసులు గజ్వేల్ రూరల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి వివరాలు తెలియపరుస్తూ 26 07 2024 నాడు రాత్రి సమయంలో ములుగు మండలం అచ్చాయిపల్లి గ్రామం శివారులో కొత్తగా నిర్మిస్తున్న ఒక ఇంటి వద్ద పెద్ద మొత్తంలో సెంట్రింగ్ 68 బాక్సులు 25 05 2024 నాడు రాత్రి 11:30 ,ములుగు గ్రామ శివారులో ఒక ఇంటి ముందు ఒక ఆటో నిలిపి ఉండగా మేము అట్టి ఆటోను దొంగతనం చేసినట్టు వెల్లడించాడు మళ్లీ అచ్చాపల్లి గ్రామం శివర్లో కొత్తగా నిర్మిస్తున్న ఒక ఇంటి వద్దకు మిగతా వాటిని దొంగలించడానికి రావడంతో ములుగు పోలీస్ పట్టుకుని అరెస్టు చేసి రిమండ్ తరలించారు వారి వద్ద నుండి 68 సెంట్రింగ్ బాక్సులు ,%ూ08జీశ%8441, నెంబర్ గల షిఫ్ట్ కార్ %ూ 13ఖదీ8681,ూాజుూాఖూ%, వాళ్లు సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు ,అట్టి కేసులో గల నేరస్థులు పిట్ల మల్లేశం 30 సం గతంలో మేడ్చల్లో నాలుగు దొంగతనాల కేసులు నమోదు , నర్సింగరావు 36 సం గతంలో మేడ్చల్ పిఎస్ పరిధిలో ఒక కేసు నమోదు ,కొమ్మురి రాజు , భూమేష్, 35, మమ్మద్ అష్రఫ్ , రమేష్ ఏ వన్ టు ఎ,5, ములుగు ఎస్సై విజయ్ కుమార్ కేసు నమోదుచేసి రిమాండ్ పంపించారు

## ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో మాల మహానాడు ఆఫ్



**గంభీరావుపేట ఆగస్టు 5 మన వార్త ప్రతినిధి**
ఇండియారాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాతం చెబుతామని బిజెపి నాయకులను ఎక్కడ తిరిగిన అడ్డుకుంటామని స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాతం చెబుతామని బిజెపి కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మాల-మాల ఉప కులాల సంఘాలు సుప్రీంకోర్టు తీర్పు ను పునః పరిశీలించి తగు రాజ్యాంగ బద్ధమైన న్యాయం చేయవలసినది గా కోరుతున్నాము. హలో మాల .చలో ఢిల్లీ తేదీ 11 12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పురాజ్యాంగబద్ధము గా మరియు న్యాయ బద్ధ ము గా లేదు. సుప్రీంకోర్టు (5) గురు జడ్జి ల ధర్మాసనము ఇచ్చిన తీర్పును పూర్తిగా పరిగణనలోకి తీసుకో కుండా( 6 )గురు జడ్జి ల రాజ్యాంగ స్ఫూర్తిని పరిగణనలోకి తీసుకో ని తీర్పును ఇచ్చారు అంతే కాకుండా రాజ్యాంగ నిర్మాణ సభలో చైర్మన్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్పష్టంగా షెడ్యూల్ కులాల జాబితా పై తన వాదన ను వినిపిస్తు అధికరణ 341 ను రాజ్యాంగ సభ సంపూర్ణము గా ఆమోదం తెలుపుతూ ఏదైనా ఈ అధికరణ పై సవరణలు చేయాలని అనుకుంటే రాష్ట్ర ప్రభుత్వాల కు అధికారం లేదని అన్నారు మరియు రాజ్యాంగం లోని అధికరణ 341ని 342 లో ఏవైనా మార్పులు చేయుటకు రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలేదు . ఈ విషయం లో పార్లమెంటు నిర్ణయం తీసుకొన్న తరువాత రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత మాత్రమే అమలు లోకి వస్తాయి. అంటే %ాజ% మరియు %ా% ల సంబంధించి ఏవైనా రాజ్యాంగ మార్పులు నిర్ణయాలు తీసుకోవాలని అనుకుంటే రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి. ఈ అంశాలను %జు ఎ% చిన్నయ్యకేసు లో సుప్రీంకోర్టు లో (5 )గురు జడ్జి ల ధర్మాసనం స్పష్టం గా తెలుపుతూ అభివృద్ధికి విద్యా రంగంలో కానీ ,ఆర్థిక రంగంలో కానీ ఉద్యోగాల కోసం ఆదేశ సూత్రాల ను అమలు చేసుకోవాల్సి నది గా 2004 సంవత్సరము లో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు నిచ్చారు. వీటిని గమనించ కుండా మరియు పరిశీలించకుండా ప్రస్తుతం( 6)గురు సుప్రీంకోర్టు జడ్జి లు రాజ్యాంగ ఆదేశ సూత్రాల కు ప్రతికూలమైన తీర్పు ఇచ్చినట్లు మేము గమని స్తూ ఉన్నాం, ఎందుకంటే ఒక న్యాయమూర్తి

## మన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం!




**-మన ఆరోగ్యాలను కాపాడుకుందాం..**
**-11వ వార్డు స్వచ్ఛ ధనం పచ్చ ధనం అవగాహన సదస్సు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 5 (మనవార్త ప్రతినిధి)**
కొత్తగూడెం అర్బన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ,స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమాన్ని 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో వారు మాట్లాడుతూ ఈరోజు 5 /8/2024న మొదటి రోజున స్వచ్ఛ ధనం -పచ్చదనం పై అవగాహన కల్పిస్తూ మన పరిసర ప్రాంతాలను మనం పరిశుభ్రం చేసుకుందాం! మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకుందాం !అని వార్డు ప్రజలకి విజ్ఞప్తి చేశారు ..ఈ యొక్క కార్యక్రమం ఈరోజు నుండి 9వ తారీఖు వరకు నిర్వహించబడుతుందని ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రమదానంతో పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకుందామని, ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తడి పొడి చెత్త పై అవగాహన కల్పిస్తూ మున్సిపాలిటీ వారిచ్చిన తడి, పొడి చెత్త బుట్టలలో తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు .అలాగే మన ఇంట్లోని కూలర్లు, కొబ్బరి చిప్పలు, కొబ్బరి బోండా ,హౌస్ లో నిలువ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రం చేసుకోవాలని తద్వారా దోమల లార్వా గుడ్లు పెరగకుండా నివారణ చేసుకుని మలేరియా, డెంగ్యూ ,టైఫాయిడ్ జ్వరాల నుండి రక్షణ పొందాలని ప్రజలకు వివరించారు .అనంతరం వార్డు ప్రజలచే ప్రధాన రహదారి వీధుల్లో ర్యాలీ నిర్వహించి శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లివార్డ్ స్పెషల్ ఆఫీసర్ చాంద్ పాషా, నాయకులు అమ్ములు, జోదియా, కిషన్, బిచ్చు, బస్తీ దవాఖాన డాక్టర్ జానకిరామ్, టీచర్ సుందరి, జి ఎన్ ఎమ్ వసంత దేవి, డ్వాక్రా ఆర్పీలు కావేరి, జానకి , అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, తులసి బాయ్, యూత్ నాయకులు మనోజ్, మహేష్, బిక్కులాల్, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, చందు, గోపాల్, భరత్, అటెండర్ భవాని, ఈశ్వరి, శానిటేషన్ సిబ్బంది వార్డు సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ప్రారంభం అయిన బ్రేక్ దర్శనము



**బ్రేక్ దర్శనం కౌంటర్ ను పరిశీలించిన స్థానిక ఆర్డీఓ రాజేశ్వర్**

వేములవాడ ఆగస్టు 05 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )
రాజన్న ఆలయ భక్తుల సౌకర్యార్థం ఈరోజు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ మరియు ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి కలసి బ్రేక్ దర్శనం ప్రారంభించారు, ఈ నేపథ్యంలో స్థానిక ఆర్డీఓ రాజేశ్వర్ బ్రేక్ దర్శనం కౌంటర్ ను పరిశీలించి ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరీ శ్రీరాములు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు మొదటి రోజు బ్రేక్ దర్శనం ద్వారా 96 టిక్కెట్లుద్వారా 28వెయిల 800 రూపాయిల ఆదాయం సమకూరింది. వీరి వెంట ఈఓ సిసి ఎడ్ల శివ,పోలీసాని రాజు ఉన్నారు.

## నూతన పల్లె దవాఖాన నిర్మాణనికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్



**వేములవాడ ఆగస్టు 05 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాన్ పాల్గొని పాఠశాల విద్యార్థులతో,గ్రామస్తులతో కలిసి ర్యాలీగా వెళ్లి మొక్కలను నాటారు.. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పల్లె దవాఖానకి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు..

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 5 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ 28వ వార్డు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు భాగంగా ఈరోజు ఐదవ రోజు ర్యాలీ నిర్వహించడం అదేవిధంగా హౌస్ విజిట్ చేసి పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టడం గురించి వెచ్చదనం గురించి వారం రోజులు స్నానం వాయిదా గురించి బొడ్డు శుభ్రత గురించి బాలింతలకి తెలియజేయడం ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంగన్వాడీ టీచర్స్ ఆయాలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గర్భిణీలు బాలింతలు మరియు బస్తీ ప్రజలు పాల్గొన్నారు.


## ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**–హసన్ పర్తి ఎంఈఓ ఈసరి రవీందర్**

**హసన్ పర్తి ఆగస్టు 5 (మనవార్త ప్రతి నిధి కోడెపాక (శ్రీకాంత్ ):** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని హసన్ పర్తి మండల విద్యాధికారి ఈసరి రవీందర్ అన్నారు. సోమవారం మండలంలోని వంగపహాడ్ లోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి రవీందర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్బంగా నూతనంగా పాఠశాలకు వచ్చిన ఎంఈఓ రవీందర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని వసతులతో పాఠశాల చాలా చక్కగా ఉందని విద్యార్థులకు చక్కనవిద్య బోధన అందిస్తున్నారని ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులను విద్యతోపాటు అన్ని రంగాలలో తీర్చిదిద్దాలని కోరారు. పాఠశాల చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని హంగులతో, విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కొనసాగుతుందని కొనియాడారు. గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రైవేట్ బడికి పంపకుండా ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. గ్రామంలో గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై తగు చర్య తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు అరుణకుమారి,రాణి,వర్ధన్ రెడ్డి, వీరస్వామి,శ్రీదేవి,అంజనాదేవి, మహమూదాబాను,సిఆర్పి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో సందడిగా మారిన శివాలయం



**జమ్మికుంట, ఆగస్టు 05( మన వార్త ప్రతినిధి):** శ్రావణ మాసం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ తొలి రోజు సందర్భంగా స్థానిక శివాలయం భక్తులతో సందడిగా మారింది. వేకువ జాము నుంచే భక్తులు బారులు తీరారు. శివనామ స్మరణతో ఆలయం మారుమోగింది. ఆలయంలోని శివ లింగానికి అభిషేకాలు పూజలు చేశారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# రివార్డ్ అందుకున్న సిఐ, ఎస్ఐ



**జహీరాబాద్, ఆగష్టు 5( మన వార్త (ప్రతినిధి):** భారీ విలువగల బంగారం నగల రికవరీ కేసులో జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం, చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి రివార్డ్ అందుకున్నారు. దొంగతనానికి గురైన 2 కిలోల 900 గ్రాముల బంగారం రికవరీ కేసులో కీలక పాత్ర పోషించిన సిఐ శివలింగం కు, చీరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి కి, మిగతా పోలీసు అధికారులకు ఎస్పీ రూపేష్ జహీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ రివార్డ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ, డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి పుట్టినరోజు వేడుకలు




**జమ్మికుంట, ఆగస్టు 05( మన వార్త ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట లోని స్థానిక స్పందన అనాథాశ్రమంలో పిల్లలతో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ పంపనీ చేశారు. రాజేష్ ఠాకూర్ భారతీయ జనతా పార్టీ లో ఉంటూ ప్రజలకు సేవ చేయడం ప్రజలకోసం పోరాటాలు చేయడం తన తండ్రి సీనియర్ నాయకులు దివంగత రవి ఠాకూర్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రస్తుతం పార్టీలో జిల్లా స్థాయిలో ఉండడం వారి తండ్రి కి నిదర్శనంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో దొంతుల రాజ్ కుమార్, మోతే స్వామి, తూడి రవిచంద్ర రెడ్డి, ఇటుకల స్వరూప, రాకేష్ ఠాగూర్, తాటి కంటి మల్లేశం, ఇల్లందుల శ్రీనివాస్, కనుమల్ల లక్ష్మి, కొండ్లె సులోచన, ఎండి ఫీర్ మహమ్మద్, పర్లపల్లి సమ్మయ్య, మోతే అర్జున్, ఎండి అఫ్రజ్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల మాటలు అర్ధరహితం....



**వేములవాడ ఆగస్టు 05 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాజన్న ఆలయ అభివృద్ధికి మొట్టమొదటిసారిగా రూ. 50కోట్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీదీపదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ బీజేపీ ప్రసాద్ స్కీమ్ లో రాజన్న ఆలయాన్ని చేర్చలేదుసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంతోనే ఆలయ అభివృద్ధి సాధ్యంబీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి. ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాజన్న ఆలయ అభివృద్ధికి మొట్టమొదటిసారిగా రూ. 50కోట్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని ఆరోపిస్తూ ఇటీవల బీజేపీ నాయకులు తెలిపిన నిరసన కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి, బడ్జెట్ విషయంలో బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలన్నీ అర్ధరహితంగా ఉన్నాయని, ఆలయ అభివృద్ధికి చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా రూ. 50 కోట్లు నిధులు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు. గత పదేండ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీములో చేర్చకుండా ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపింది బీజేపీనేనని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతోనే రాజన్న ఆలయంతో పాటు వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, బిజెపి నాయకులు ఈ విషయాన్ని గమనించి, వారు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, కౌన్సిలర్ ఇప్పపుల అజయ్ నాయకులు కూరగాయలకు కొమురయ్య, చిలుక రమేష్, కనికరపు రాకేష్, నాగం కుమార్, పులి రాంబాబు, ముప్పిడి శ్రీనివాస్, గూడూరి మధు, అన్నారం శ్రీనివాస్, సాబీర్, నాగుల రాము, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, తోట రాజు అంబాటి చందు, చిలువేరి శ్రీనివాస్, బొజ్జ భారతి, కొక్కుల బాలకృష్ణ, నాగుల విష్ణు, దైత కుమార్, గురువయ్య, బొజ్జ మల్లేశం, గుర్రం తిరుపతి, రాగిరి నాగరాజు, రాజు, వెంకన్న, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి కాలక్షేత్రం పనులు వేగవంతం పెంచాలి



**–హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**హన్మకొండ ఆగస్టు 5 (మనవార్త ప్రతినిధి కోడెపాక (శ్రీకాంత్ ):** కాళోజి కళాక్షేత్రం పనులను ఆగస్టు 20 తారీకు లోపు పూర్తి చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, హ నుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మాణంలో ఉన్న కాలేజీ కళాక్షేత్రంలో జరుగుతున్న నిర్మాణ పనులు గురించి న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, ఆగస్టు 20 లోగా అన్ని పనులు పూర్తి చేయాలని అన్నారు. నిబంధనల మేరకు నిర్మాణ పనులు ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాళోజీ కళాక్షేత్రం మొత్తం తిరిగి జరుగుతున్న పనులను పరిశీలించి, ఏ ఏ పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడిగారు. ఏ పనులు ఎప్పటిలాగా పూర్తిచేస్తారో నాకు తెలియజేయాలని, అదనంగా పనివారిని నియమించి షిఫ్ట్ లవారిగా పని చేయించాలని అధికారులను ,నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. మిగిలి ఉన్న పనులపై అధికారులకు సూచనలు చేశారు

# అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు..!




**అల్వాల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారు..?** మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 మన వార్త ప్రతినిధి అంతోని : మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తుల సంఖ్య పెరిగిపోతుంది. అక్రమ నిర్మాణం జోరు కనిపిస్తుంది. రెంట్ హౌస్ లు విచ్చలవిడిగా నిర్మించుకుంటున్నారు. కొన్ని ప్రాంతాలలో ఖాళీ స్థలాలలో ఇలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. మున్సిపాలిటీకి మార్టేజ్ లేకుండా నిర్మాణాలు చేస్తూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. భవిష్యత్తు అవసరాలకు పార్కింగ్ కోసం స్థలం కూడా కనిపించడం లేదు. **అధికారుల పర్యవేక్షణ ఎక్కడ కనిపించడం లేదు?** వాస్తవంగా కొత్త భవనాలు నిర్మిస్తే మాస్టర్ ప్లాన్ ప్రకారం కొంతమేర రోడ్డు వైపు స్థలాన్ని అనుమతి తీసుకున్న భవనాలకు అనుమతి పత్రంలోనే సెట్ బ్యాక్ ఎంత వదలాలి అనే విషయం స్పష్టంగా ఉంటుంది. పట్టణ ప్రణాళిక అధికారులు నిర్మాణాలు పూర్తయ్యే వరకు పట్టించుకోకపోవడంతో ప్రాంతవాసులకు రోడ్లు మరింత ఇరుకుగా మారుతున్నాయి.**ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే...!**అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మూడు వార్డులలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు అటువైపే కన్నెత్తి కూడా చూడటం లేదు. అల్వాల్లో పలు వార్డులలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏకంగా పదుల సంఖ్యలలో పుట్టగొడుగుల అక్రమ నిర్మాణాలు వెలిస్తున్నాయి జి ప్లస్ టు కి అనుమతులు తీసుకొని ఇలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డును సైతం ఆక్రమించుకొని జి ప్లస్ త్రీ ఫోర్ జి ప్లస్ ఫైవ్ నిర్మాణాలు చేపడుతున్నారు. మచ్చ బొల్లారం డివిజన్ అల్వాల్ డివిజన్ వెస్ట్ వెంకటపురం డివిజన్ లలో వార్డులలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. నిబంధనలు తుంగలో తొక్కి నిర్మాణం చేపడుతున్నారు. ఇంత జరుగుతున్న అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు తమకేది పట్టింపు లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.**ముడుపులు కోసమేనా మౌనం...?** అల్వాల్ జిహెచ్ఎంసి మున్సిపల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు మౌనం వహించేది కేవలం ముడుపుల కోసమేనా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారు అంటే ఇంత పెద్ద మొత్తంలో ముడుపులు గుర్తున్నాయో అర్థం చేసుకోవచ్చని స్థానికులు అంటున్నారు ముడుపుల కోసం పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు కొమ్ము కాయకుండా అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు..

# భూఅక్రమదారుల నుంచి భూములు ఇప్పించండి




**–అన్యాయంగా మా భూములను ఆక్రమించుకున్నారు...**

**–ఆర్డీవో కార్యాలయం ముందు బాధితుల ఆందోళన...**

**హుస్నాబాద్ ఆగస్టు 05(మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం పోతారం ఎస్ గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు తమ భూములను అక్రమంగా పట్టా చేయించుకున్న భూ అక్రమదారులపై చర్యలు తీసుకొని తమ భూములను తమకు ఇప్పించాలని డిమాండ్ చేశారు పోతారం గ్రామ శివారులో తమకు చెందిన భూములను కొంతమంది భూ అక్రమదారుడు అక్రమంగా వారి పేరిట పట్టాలు చేయించుకున్నారని బాధితులు వాపోయారు ఈ విషయమై స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో మరియు తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు భూములను సర్వే చేసి పంచినామ నిర్వహించి తమకు న్యాయం చేస్తామన్నారు కానీ ఇంతవరకు ఎలాంటి న్యాయం చేయలేదని వారు అన్నారు అక్రమదారులు వారి పేరు మీద చేయించుకున్న భూమిని యదేచ్ఛగా మరొకరి పేరు మీద మార్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు దీంతో ఆ భూములపై ఆధారపడిన దాదాపుగా 12 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని తమకు న్యాయం చేసేంతవరకు నిరాహార దీక్ష కొనసాగిస్తామని వారు అన్నారు.